# నేరస్థులకు రక్షణ కల్పిస్తున్న నితీష్‌కుమార్ ప్రభుత్వం

పాట్నా : అమృత్ తెలంగాణ:బీహార్‌లో నితీష్‌కుమార్ ప్రభుత్వం నేరస్థులకు రక్షణ కల్పిస్తోందని ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని మండిపడ్డారు.తేజస్వీయాదవ్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి రబ్రీదేవి సహా పలువురు ఆర్‌జెడి ఎమ్మెల్యేలు సోమవారం ఉదయం అసెంబ్లీ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తేజస్వీయాదవ్ మాట్లాడుతూ.. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే సురక్షితంగా లేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.పోలీసులపై దాడులు జరుగుతున్నాయని,వారికే భద్రత లేదని, రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొందని అన్నారు. ఇక్కడ ఎవరు సురక్షితంగా ఉన్నారని నితీష్‌కుమార్ ప్రభుత్వాన్ని నిలదీశారు. నితీష్ కుమార్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ అభద్రతా భావానికి గురవుతున్నారని అన్నారు. హెూలీ సందర్భంగా రెండు రోజుల్లో 22 హత్యలు జరిగితే ప్రతిరోజూ ఎన్ని హత్యలు జరుగుతూ ఉండవచ్చని ఆర్‌జెడి నేత రబ్రీదేవి ప్రశ్నించారు.


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక


# రన్యా రావుతో నేను అధికారికంగా విడిపోలేదు

హైదరాబాద్: అమృత్ తెలంగాణ:రన్యా రావు,తాను అధికారికంగా విడిపోలేదని, కొన్ని కారణాల వల్ల వేరుగా జీవిస్తున్నామని బంగారం స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన కన్నడ నటి రన్యా రావు భర్త జతిన్ హుక్కేరి కోర్టుకు తెలిపారు. దుబాయ్ నుంచి బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ రన్యా రావు పట్టుబడిన విషయ తెలిసిందే. స్మగ్లింగ్ కేసులో అరెస్టు నుంచి మినహాయించాలని కోరుతూ వేసిన పిటిషన్‌లో భాగంగా ఈ విషయాన్ని హుక్కేరి వెల్లడించారు. రన్యా రావుతో తనకు గత నవంబర్ నెలలో వివాహమైందని, కానీ డిసెంబర్ నుంచి తాము విడిగా ఉంటున్నామని కోర్టుకు తెలిపారు. హుక్కేరి వేసిన పిటిషన్‌పై గతవారం విచారణ జరిపిన న్యాయస్థానం, తదుపరి విచారణ వరకు ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. మార్చి 24వ తేదీ వరకు ఇవి అమలులోఉండనున్నాయి.హుక్కేరి ప్రస్తుతం చేసిన అభ్యర్థనకు వ్యతిరేకంగా తాము పిటిషన్ వేస్తామని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు తెలిపారు.


సంపుటి: 01 సంచిక : 167. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ మంగళవారం.18.03.2025 పేజీలు:4, వెల:రూ.1.00


# వేసవిలో తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు పనులు ప్రారంభం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఈ వేసవిలోనే తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు పనులను ప్రారంభిస్తామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో టీజేఎస్ సభ్యులు ఎం కోదండరామ్‌రెడ్డి ఈ అంశాన్ని లేవనెత్తారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత నదిపై ప్రతిపాదిత ప్రాజెక్టు నిర్మాణం ఎప్పటిలోగా ప్రారంభమవుతుందని ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజీ వలే సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు కూలిపోతాయని నిపుణులు అభిప్రాయపడిన విషయం వాస్తవమేనా?అని అడిగారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయంగా తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించనున్న విషయం వాస్తవమేనా?అని ప్రశ్నించారు. దీనిపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానమిస్తూ తుమ్మిడిహట్టి వద్ద ప్రతిపాదిత ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రతిపాదనలను ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తోందన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు నీటి సరఫరా కోసం విభిన్న ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని వివరించారు.



వరిధాన్యం కొన్న రైతులకు బకాయిలెప్పుడిస్తారు? : మధుసూదనాచారి

రాష్ట్రంలో గతేడాది ఖరీఫ్‌లో ఎన్ని మెట్రిక్ టన్నుల వరిని పండించారని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అందులో రైతుల నుంచి ఎంత కొనుగోలు చేశారని అడిగారు. రైతులకు ఎంత చెల్లించారనీ, బకాయిలు ఎప్పటిలోగా చెల్లిస్తారని ప్రశ్నించారు. దీనిపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమాధానమిస్తూ 2024–25 ఖరీఫ్‌లో 156.20 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయ్యిందని వివరించారు. అందులో రైతుల నుంచి 53.93 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. రైతులకు రూ.12,511.76 కోట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. అందులో రూ.11,099 కోట్లు ఇప్పటికే చెల్లించామని అన్నారు. మిగిలిన రూ.1,412.76 కోట్లు వారంరోజుల్లో చెల్లిస్తామని వివరించారు.

25 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణాలు మాఫీ చేశాం : తుమ్మల

రాష్ట్రంలో 25,35,964 మంది రైతులకు సంబంధించి రూ.రెండు లక్షల్లోపు ఉన్న రూ.20,616 కోట్లు రుణమాఫీ చేశామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఏకకాలంలో ఇంత పెద్దమొత్తంలో రైతుల రుణాలను మాఫీ చేసిన ప్రభుత్వం దేశంలోనే లేదన్నారు. గతేడాది 69.82 లక్షల మంది రైతులకు రూ.7,625.14 కోట్లు రైతుభరోసా కోసం విడుదల చేశామని వివరించారు. 2024–25 యాసంగి కాలం నుంచి పెట్టుబడి సహాయాన్ని ఎకరాకు ఏడాదికి రూ.పది వేల నుంచి రూ.12 వేలకు పెంచామని చెప్పారు. ఈనెల 15 నాటికి 52.09 లక్షల మంది రైతులకు రూ.4,166.21 కోట్లు విడుదల చేశామన్నారు. 2024–25లో 29,14,692 మంది రైతులకు విద్యుత్‌పై రూ.9,800.07 కోట్ల సబ్సిడీని ఇచ్చామని అన్నారు. అదేకాలంలో ఖరీఫ్‌లో 4,48,939 మంది రైతుల నుంచి క్వింటాల్‌కు రూ.500 బోనస్‌తో 23.93 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1,199 కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. బ్యాంకర్లు సమర్పించిన సమాచారంలో కొన్ని తప్పులున్నాయని అన్నారు. ఆధార్ లేకపోవడం, చెల్లుబాటుకాని ఆధార్ ఉండడం, ఆధార్‌తో ఖాతాలు అనుసంధానం కాకపోవడం, ఆధార్ ప్రకారం రుణం తీసుకున్న వారి పేర్లలో తేడాలు ఉండడం వంటి సాంకేతిక సమస్యలతో కొందరు రైతుల రుణాలు మాఫీ కాలేదన్నారు. వాటిని కూడా పరిష్కరిస్తామని చెప్పారు. భూగర్భ జలవనరుల శాఖతో వ్యవసాయ శాఖ అనుసంధానం చేసుకుని ఏ కాలంలో ఏయే పంటలు వేయాలో, నీరు ఎప్పుడు లభిస్తుంది వంటి విషయాలను రైతాంగానికి సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సూచించారు. దానివల్ల రైతులు నష్టపోకుండా ఉంటారని కోరారు. వరి వేయడం వల్ల నీరు అందుబాటులో ఉండకపోవడం వల్ల ఎక్కువ మంది రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. సాంకేతిక సమస్యలున్న రైతుల రుణాలను మాఫీ చేయాలని కాంగ్రెస్ సభ్యులు మహేష్‌కుమార్‌గౌడ్, బల్మూరి వెంకట్ సూచించారు.

2030 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం : భట్టి

తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ–2025ని జనవరి 11న ప్రకటించామని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ విధానం ద్వారా 2030 నాటికి 20 వేల మెగావాట్లు, 2035 నాటికి 40 వేల మెగావాట్లను లక్ష్యంగా చేసుకుని పునరుత్పాదక ఇంధన వనరులు (గ్రీన్ ఎనర్జీ)ని ఉత్పత్తి చేస్తామని చెప్పారు. ప్రభుత్వం సౌర, పవన, పంప్‌డ్ వాటర్ స్టోరేజీ, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్, గ్రీన్ హైడ్రోజన్ మొదలైన వాటిపై దృష్టి సారిస్తున్నామని వివరించారు. ఇందులో భాగంగా స్వయం సహాయక బృందాల (ఎస్‌హెచ్‌జీ)కు వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు అవకాశం కల్పిస్తామని అన్నారు. వారికి వడ్డీలేని రుణాలను ఇప్పించి విద్యుత్ ఉత్పత్తి చేయిస్తామనీ, దాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పారు. లీజు భూములు, ప్రభుత్వ భూములను తీసుకుని మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ పాయింట్ స్టేషన్లను ఆరు వేలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అందులో యువతకు అవకాశం కల్పిస్తామన్నారు. హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అందులో భాగంగా ఆర్టీసీ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు.

# బీసీ రిజర్వేషన్లకు తెలంగాణ శాసనసభ ఆమోదం




హైదరాబాద్:అమృత్ తెలంగాణ: బీసీ రిజర్వేషన్ల కు సంబంధించి రెండు బిల్లులకు తెలంగాణ శాసనసభ ఆమోదం లభించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లును శాసనసభ ఆమోదించింది. దీని ద్వారా విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అవకాశం ఉంటుంది. అలాగే, రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును సైతం శాసనసభ ఆమోదించింది.

బిల్లులు ఆవోదం పొందిన అనంతరం అసెంబ్లీ మంగళవారానికి వాయిదా పడింది.

# ప్రభుత్వ పథకాల్లో పార్టీలను చూడొద్దు: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 54వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. "ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తున్నాంప్రభుత్వ పథకాలవిషయంలో పార్టీలను చూడొద్దని

అధికారులకు సూచిస్తున్నా. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు వారి జనాభా మేరకు న్యాయం చేస్తాం"అని అన్నారు.

# ప్రభుత్వ స్కూళ్ల బలోపేతమే లక్ష్యం


హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకెళ్తున్నదని మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) చెప్పారు. విద్యార్థుల విషయంలో ప్రతి అంశాన్నీ రాజకీయం చేయొద్దని సభ్యులను కోరారు. మంచి సూచనలు, సలహాలు చేస్తే స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామని నొక్కి చెప్పారు. సోమవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో డైట్, కాస్మోటిక్ చార్జీలపై, పలు సమస్యలపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సభ్యులు జాటోత్ రామచంద్రనాయక్, ఆదినారాయణ, హాస్టళ్లలో విద్యార్థుల మరణాలపై బీఆర్ఎస్ సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానమిచ్చారు. ఏడేండ్ల తర్వాత 40 శాతం డైట్‌చార్జీలను, 16 ఏండ్ల తర్వాత కాస్మోటిక్ చార్జీలను 212 శాతానికి పెంచామని వివరించారు. తాను ములుగు ఎస్టీ గర్ల్స్ హాస్టల్‌లో చదువుకుని ఈ స్థాయికి ఎదిగానని గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు, ఓసీల్లోని పేదలు కూడా పెద్ద ఎత్తున హాస్టళ్లలో చేరుతున్నారని వివరించారు. పిల్లలు అర్ధాకలితో చదువుకోవడం, నిద్రించడం ఇబ్బందికరంగా ఉందనే విషయాన్ని గుర్తించే పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో డైట్ చార్జీలను పెంచామని అన్నారు. హాస్టళ్లలో కల్తీ ఆహారం పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళా ఐఏఎస్ అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు హాస్టళ్లలో రాత్రి పూట బస చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. నాలుగు నెలల కాలంలో రూ.499 కోట్లకుపైగా ఖర్చు చేశామని చెప్పారు. క్లాసుల వారీగా ఏ పిల్లలకు ఎంత డైట్ చార్జీలు ఇస్తున్నామనే దాన్ని అంకెలతో సహా వివరించారు. ఏక్ భారత్, శ్రేష్ట భారత్, నూతన జాతీయ విద్యావిధానం అంటూ కేంద్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ స్కాలర్‌షిప్పులను రద్దు చేయడం దుర్మార్గమన్నారు. విద్యారంగం మీద కేంద్ర ప్రభుత్వ వైఖరి బొట్టుపసే తప్ప బోనం లేదన్నట్టుగా ఉందని విమర్శించారు. ప్రభుత్వ విద్య బలోపేతం కోసం నిధులు పెంచాలని కేంద్రాన్ని కోరారు. దుబ్బాక హాస్టల్‌లో విద్యార్థి అస్వస్థతకు గురైతే హైదరాబాద్‌లోని నీలోఫర్‌లో చికిత్స అందిస్తున్నామన్నారు. గతంలో హాస్టళ్లను కడితే తాము కూల్చినట్టు, గతంలో మంచి ఆహారం పెడితే తాము దాన్ని తీసేసినట్టు, గతంలో కలుషిత ఆహార ఘటనలే జరగనట్టు బీఆర్ఎస్ సభ్యులు రాజకీయం చేయడం తగదని సూచించారు. అంగన్వాడీ చిన్నారుల నుంచి పీజీ విద్యార్థుల వరకు అన్ని వసతులూ కల్పిస్తున్నామని చెప్పారు. ఆశ్రమ పాఠశాలలను ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని హామీనిచ్చారు.



ఓవర్సీస్ స్కాలర్‌షిప్పులు ఇవ్వకుంటే బాగుండు అన్నట్టుగా బీఆర్ఎస్ భావిస్తోంది : సీతక్క

గవర్నమెంట్ స్కూళ్లో చదివాను కాబట్టి సూటిగా సుత్తిలేకుండా మాట్లాడుతాననీ, తమ ప్రభుత్వం వచ్చాక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల విదేశీ విద్య కోసం రూ.167 కోట్లు చెల్లించామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్పులపై బీఆర్ఎస్ సభ్యులు గంగుల కమలాకర్, అనిల్ జాదవ్ అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. అంకెలతో సహా వివరణ ఇచ్చినప్పటికీ బీఆర్ఎస్ సభ్యులు గంగుల కమలాకర్ ఏం చేయలేదన్నట్టు మాట్లాడటం సరిగాదన్నారు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్పులు ఇవ్వకుంటే బాగుండు అన్నట్టు బీఆర్ఎస్ భావిస్తోందని విమర్శించారు. తాము విదేశీ విద్యానిధి ద్వారా స్కాలర్‌షిప్పులు ఇస్తామనీ, బీఆర్ఎస్‌కు రాజకీయం చేసేందుకు అవకాశమివ్వబోమని చెప్పారు. తాను గంగుల కమలాకర్‌లా పెద్ద స్కూళ్లలో పెద్ద చదువులు చదవలేదనీ, సమాజాన్ని మాత్రం బాగా చదివి ఇక్కడకు వచ్చానని చురకలు అంటించారు. ఓవర్సీస్ స్కాలర్ షిప్పు పథకం విదేశాల్లో చదివే విద్యార్థులకు ఉపయోగపడుతుందని అలాగే ఉంచామనీ, బీఆర్ఎస్ సభ్యులు నెత్తీనోరు బాదుకోవడం ఎందుకని ప్రశ్నించారు. ఆ పథకం సహాయంతో 1913 మంది విద్యార్థులు చదువుతున్నారనీ, మొదటి విడతలో 725 మంది, రెండో విడతలో 1188 మంది ఉన్నారని చెప్పారు. పెండింగ్ బిల్లులను త్వరలోనే క్లియర్ చేస్తామని తెలిపారు. ఐఐటీలో చదివే విద్యార్థులకు రూ.2 లక్షల సహాయానికి సంబంధించిన జీవో 10 విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని గంగుల కమలాకర్‌కు హామీనిచ్చారు.

# ఔరంగజేబు సమాధి వద్ద భద్రత పెంపు..



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిపై మహారాష్ట్రలో వివాదం చెలరేగుతున్న విషయం తెలిసిందే. ఆ సమాధిని తొలగించాలని కొన్ని వర్గాల నుంచి డిమాండ్ వస్తోంది. ఈ నేపథ్యంలో పోలీసులు అక్కడ భద్రతను పెంచారు. సమాధిని విజిట్ చేసేవారు కచ్చితంగా తమ ఐడీ కార్డులను చూపించాల్సి ఉంటుంది. ఛత్రపతి సంబాజీనగర్ జిల్లాలోని ఖుల్దాబాద్‌లో ఔరంగజేబు సమాధి ఉన్నది.

ఖుల్దాబాద్‌లో ఉన్న ఔరంగజేబు సమాధిని తొలగించాలని కోరుతూ ఇవాళ విశ్వ హిందూ పరిషత్ నేతలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి మెమోరండం కూడా సమర్పించారు.

# మోడీ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోంది : ఖర్గే


న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తగ్గినా.. మోడీ ప్రభుత్వం మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడం లేదు. ప్రజల్ని దోచుకుంటోంది అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. చమురు ధరలు తగ్గినప్పటికీ దాని ప్రయోజనాలను మోడీ ప్రభుత్వం ప్రజలకు చేరవేయడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ముడి చమురు ధరలు 42 నెలల కనిష్ట స్థాయికి చేరుకున్నాయని.. పలు మీడియా సంస్థలు వెల్లడించిన నివేదికల్ని ఆయన ఉటంకించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'ముడి చమురు ధరలు నిరంతరం తగ్గుతూనే ఉన్నాయి. అయినప్పటికీ పెట్రోల్, డీజిల్ ధరలు మాత్రం తగ్గట్లేదు. 2014 నుంచి సుమారు 34 శాతం వరకు ముడి చమురు ధరలు తగ్గాయి. పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం రూ. 36 లక్షల కోట్ల పన్ను వసూలు చేసింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఈ దోపిడీ ఎంతకాలం కొనసాగుతుంది' అని ఖర్గే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డిలిమిటేషన్ అంశంపై కూడా ఆయన స్పందించారు.

# కళ్యాణమస్తు పథకాన్ని ప్రారంభించలేదు

హైదరాబాద్ అమృత్ తెలంగాణ:రాష్ట్రంలో కళ్యాణమస్తు పథకాన్ని ఇంకా ప్రారంభించలేదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి పథకాన్ని కొనసాగిస్తున్నామని వివరించారు. సోమవారం శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో బీఆర్ఎస్ సభ్యులు కల్వకుంట్ల కవిత ఈ అంశాన్ని లేవనెత్తారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానమిస్తూ కళ్యాణమస్తు పథకాన్ని ప్రారంభిస్తామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చామని గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికీ తెలుసనీ అందుకే ఇంకా ప్రారంభించలేదని అన్నారు. ఆదాయాన్ని పెంచే మార్గం ఉంటే చెప్పాలని కవితను మంత్రి కోరారు. కళ్యాణలక్ష్మి పథకానికి సంబంధించి బీఆర్ఎస్ హయాంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను తాము ఇస్తున్నామనీ, దానికి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు.

మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ : కవితరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని బీఆర్ఎస్ సభ్యులు కల్వకుంట్ల కవిత విమర్శించారు.

## వివాహ మహోత్సవానికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



నూతన వధువు వరులను ఆశీర్వదిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బెల్లూరి లోని గాయత్రి గార్డెన్ లో జరిగిన ఆశిష్ – అఖిల నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆయన వెంట మావల మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, నలిమేలా నవీన్ రెడ్డి, వెంకటేష్, రామ్ తదితరులు ఉన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ IPSకు ఎడిటర్స్ సంఘం సన్మానం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఇటివలే తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆదిలాబాద్ జిల్లా కు నూతన ఎస్పీగా అఖిల్ మహాజన్ నియమించిన విషయం తెలిసిందే.. సోమవారం ఆదిలాబాద్ జిల్లా పోలీసు కార్యాలయం (DPO) లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పత్రికహొఎడిటర్స్, ఓనర్స్‌హొఅసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిహొమడప సంతోష్, మహమ్మద్ ఫిరోజ్ ఖాన్ లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ IPS ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువతో అభినందనలుహొతెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘంహొనాయకులు నరేష్ కుమార్, ఎల్చార్‌హొవార్ సతీష్, రత్నాకర్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆత్రం సుగుణక్క





అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ జైనూర్: సిడిపిఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న కొమురంభీం జిల్లా, జైనూర్ మండలం పారా గ్రామానికి చెందిన కుంరం చందు మాతృమూర్తి హెూలీ పండుగ రోజు అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క సోమవారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మాజీ సర్పంచ్ మెస్రం గోవింద్,ముఖిద్,అజ్జులాల తదితరులు వున్నారు. ఆత్రం సుగుణక్క క్యాంపు కార్యాలయం, ఉట్నూర్

## రాగి కుంట నుండి కొత్తపేటవరకు రోడ్డు నిర్మించాలి



జన్నారం :అమృత్ తెలంగాణ: మండలంలోని రాగికుంట నుండి కోత్తపేట వరకు రోడ్డు సరిగ్గా లేకపోవడంతో వర్షాకాలంలో స్కూల్ పిల్లలు ప్రయాణికులు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆ రోడ్డును నిర్మించాలని సిపిఐఎం మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు కొండగుర్ల లింగన్న అన్నారు. మంగళవారం ఆ గ్రామంలో సీ పీ ఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రజలు సర్వే బృందానికి పలు సమస్యలను తెలియజేశారన్నారు. ఆ గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తీవ్రంగా నెలకు ఉందన్నారు త్రాగునీటి సమస్యలను తీర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామాన్నారు.

## అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడినా, ఆన్లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన చట్టరిత్య చర్యలు తప్పవు..

**ఆన్‌లైన్ బెట్టింగ్ ,గేమింగ్ కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.**

**జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల ఐపియస్..**

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్‌లకు అలవాటు పడి, సైబర్ మోసగాళ్ళు పన్నిన ఉచ్చులో పడి, డబ్బులు కోల్పోయి అప్పులపాలై, ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన అట్టి వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ పత్రిక ప్రకటన లో తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పి పత్రిక ప్రకటన జారి చేసారు..

తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మరి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్/ గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడినా, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన చట్ట పరమైన చర్యలు తప్పవని ఎస్పీ తెలియజేసారు.

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ ల నిర్వహకులు సూచనల మేరకే ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. ఆన్‌లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ వేర్ ఉందని, ఫెక్ లింక్స్




తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని, గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, మీ చుట్టూ ప్రక్కల ఇటువంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే 100 డైల్ లేదా మీ సమీప పోలీసు స్టేషన్ నందు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని, అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ జిల్లాకు నూతనంగా విచ్చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఈరోజు స్థానిక కోర్టు ప్రాంగణం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు గారిని మరియు అదనపు డిస్ట్రిక్ట్ సెక్షన్స్ జడ్జి డాక్టర్ పి శివరాంప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా పూల మొక్క అందజేసి కలిసారు ఈ సందర్భంగా ఇరువురు అధికారులు చర్చించుకుంటూ న్యాయస్థానాల పరిధిలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలపై చర్చించారు. రానున్న లోక్ అదాలత్ లపై ప్రత్యేక దృష్టి సారిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా ఇరు వర్గాల వారిని ఒప్పిస్తూ ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కరించే దిశగా కృషి చేయాలని చర్చించుకున్నారు. ఇరువురు అధికారులు జిల్లా ఎస్పీ ని ఆదిలాబాద్ జిల్లాకు స్వాగతం తెలియజేశారు.

## సరిహద్దుల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలి – జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

**బెల పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**రికార్డుల నిర్వహణ, పోలీస్ స్టేషన్ పరిశుభ్రత పాటించాలి**

**అక్రమ రవాణా ను పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయాలి.**

**సత్నాల ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా ఎస్పీ**







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ అక్రమ రవాణాలను పూర్తిగా అడ్డుకట్ట వేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. సోమవారం వేలం మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో పరిశీలించిన జిల్లా ఎస్పీ మొదటగా ఎస్సై దివ్యభారతి సిబ్బందితో కలిసి జిల్లా స్వాగతం పలికడం జరిగింది. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఒక మొక్కను నాటడం జరిగింది. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనా పరిశీలించిన కేసులో వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారుల ఫిర్యాదులపై పక్కాగా దర్యాప్తు జరిపి తగిన న్యాయం త్వరగా చేకూరే విధంగా కృషి చేయాలి. పోలీస్ స్టేషన్ మహారాష్ట్ర తో సరిహద్దు కలిగిన ఉన్నందున అశాంతిని కార్యకలాపాలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించాలి. మండల కేంద్రంలో ప్రజలు సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలి. అక్రమంగా రవాణా జరిగే వాటిని పూర్తిగా అడ్డుకట్ట వేయాలి. పోలీస్ స్టేషన్లో సిబ్బంది ప్రతి ఒక్కరికి అన్ని రకాల విధులను కేటాయిస్తూ నిష్ణాతులను చేయాలని సూచించారు. రౌడీ షీటర్లు ఓపెన్ చేసి వారిని నిరంతరం పరిశీలిస్తూ ఉండాలి. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు కే ఫణిధర్, డి సాయినాథ్, ఎస్సైలు దివ్యభారతి, ముజాహిద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి – జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

**సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు ప్రజా ఫిర్యాదుల రోజును నిర్వహించిన జిల్లా ఎస్పీ.**

**ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు గ్రీవెన్స్ డే.**

**ఫిర్యాదులపై వెంటనే సంబంధిత ఎస్ఐ లకు ఫోన్ ద్వారా పరిష్కరించాలని సూచన.**

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : ప్రజలు సమస్యలపై జిల్లా ఎస్పీ ని ప్రతి సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు సంప్రదించవచ్చు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ప్రతి సోమవారం ప్రత్యేకంగా ప్రజలకై ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు పోలీసు ముఖ్య కార్యాలయంలో అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై తక్షణమే స్పందిస్తూ సంబంధిత అధికారులను సమస్య పరిష్కారాలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్లో ప్రజల కొరకై ప్రత్యేకంగా రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు సమస్య పరిష్కారం కానప్పుడు జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చని తెలిపారు. ఈరోజు సోమవారం 8 ఫిర్యాదులు అందగా వాటిలో కొన్ని కుటుంబ సమస్యలు, కేసుల పరిష్కరించే సమస్యలు, కుటుంబ వ్యవహారాలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి. ఫిర్యాదులు అందిన వెంటనే ఫిర్యాదుదారుల



సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సూచనల నుంచి పరిష్కరించాలని తెలియజేసిన జిల్లా ఎస్పీ. అధికారుల దృష్టికి వచ్చినప్పుడు సమస్యల పరిష్కారం సత్వరమే సాధ్యమవుతుందని హామీ ఇచ్చిన జిల్లా ఎస్పీ. ఈ కార్యక్రమంలో సిసి దుర్గం శ్రీనివాస్, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పంట చేనులలో ఫారెస్ట్ అధికారులు తనిఖీలు.

**పంట చేనలలో కరెంట్ తీగలు అమర్చితే వన్య ప్రాణి చట్టం కింద కేసులు నమోదు చేస్తాం**







: వ్యవసాయ క్షేత్రాలను తనిఖీ చేసిన అటవీశాఖ అధికారులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జ మార్చి 17 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి బీట్ పరిధిలో గల గ్రామాలలో నషీరాబాద్ రాంపూర్ నర్సాపూర్, గ్రామాలలో వ్యవసాయ క్షేత్రాలను ఆకస్మితిగా తనిఖీ చేపట్టారు పంట చేను చుట్టూ కరెంట్ తీగలు అమర్చి రాదని అధికారులు తెలిపారు ఎవరైతే పంట చేను చుట్టూ కరెంటు తీగలు అమర్చుతారో వారిపై వన్యప్రాణి అటవీ చట్టం కింద కేసు నమోదు చేస్తామని ఎఫ్ఎస్ఓ అలేఖ్య, బీట్ అధికారి సాయి రెడ్డి, తెలిపారు

## సఖి ఆధ్వర్యంలోమానవ అక్రమ రవాణా పై అవగాహన సదస్సు..

**నిర్మల్ రూరల్ ఎస్సై గురిజాల లింబాద్రి, మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న వాటిపై అప్రమత్తంగా ఉండాలని పలు విషయాలపై అవగాహన కల్పించారు.....**




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న నిర్మల్ రూరల్ ఎస్సై



అవగాహన సదస్సులో పాల్గొన్న ఓబి వివోఏ సంబంధిత అధికారులు

నిర్మల్ జిల్లా నిర్మల్ మార్చి 17 అమృత్ తెలంగాణ నిర్మల్ మండలం లో వివో, ఓబీ, లకు, వివోఏ లకు సఖి ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నిర్మల్ రూరల్ ఎస్సై గురిజాల లింబాద్రి, సఖి సెంటర్ నిర్వాహకురాలు స్వేత రాణి, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ అడ్డిగా బోసు, మహిళా సాధికారత అధికారులు మౌనిక,జ్యోతి, మరియు జిల్లా అదనపు డిఆర్డిఓ జ్ఞాను, వచ్చి తమ అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఏపీఎం గారు, సీసీ లు, వో అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

## విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి


కుబీర్ : అమృత్ తెలంగాణ:మండలంలోని సిరిపెల్లి ( హెచ్ )గ్రామానికి చెందిన పబ్బు గణేష్( 48)అనే రైతు సోమవారం విద్యుత్ షాక్ తగిలి మృతి చెందడం జరిగింది. పోలీస్ లు కుటుంబ సభ్యులు తెలపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం మొక్క జొన్న పంటకు నీళ్ల తడి పెట్టడానికి వెళ్ళాడు. దింతో మొక్క జొన్న కు నీళ్లు పెడతానని మోటార్ స్టాట్ చేసే క్రమంలో ప్రమాదవాషత్తు విద్యుత్ తగిలి మృతి చెందాడు మృతుడి కుమారుడు పబ్బు సంజయ్ ఇచ్చిన పిర్యాదు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ రవీందర్ తెలిపారు.

# ఏల్వి యూత్ ఆధ్వర్యం లో విద్యార్థులకు తల్లితండ్రులకు ప్రేరణ తరగతులు..

## విద్యార్థుల్లో ఉత్సవాన్ని నింపుతూ వారు భవిష్యత్తులో ఎలా ఎదగాలో వివరించి

## చెప్పిన మోటివేషనల్ స్పీకర్ వాడే కార్ లక్ష్మణ్....

## శ్రద్ధగా విన్న విద్యార్థులు తల్లిదండ్రులు......




మోటివేషనల్ స్పీకర్ లను శాలువాతో ఘనంగా సన్మానించిన పాఠశాల ఉపాధ్యాయులు




విద్యార్థులకు పెన్నులను అందించిన మోటివేషనల్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్



ఎల్వి ప్రభుత్వ పాఠశాలలో మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తున్న వాడేకర్ లక్ష్మణ్

నిర్మల్ జిల్లా తానూర్ మార్చు 17 అమృత్ తెలంగాణ తాండూర్ మండలంలోని ఏల్వి గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ ఏల్వి పాఠశాలలో విద్యార్థులు మరియు తల్లిదండ్రుల కోసం ప్రత్యేక మోటివేషన్ సెషన్ ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సైకాలజిస్ట్ శ్రీహరి తిరునగరి , ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్, , మరియు ట్రైనర్ దగ్గె అనిల్, తమ విలువైన ప్రసంగాలను అందించారు. సెషన్‌లో లక్ష్యసాధన, కృషి, తల్లిదండ్రుల గౌరవం, మంచి ప్రవర్తన, విద్య ప్రాముఖ్యత వంటి అంశాలను వివరించారు. విద్యార్థుల భవిష్యత్‌ను మెరుగుపరిచే ఈ కార్యక్రమంలో, అతిథులను శాలువాతో మరియు మెమెంటోతో ఆత్మీయంగా సత్కరించడం జరిగింది. అంతేగాక, వాడేకర్ లక్ష్మణ్ పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణగా పిన్నులను (పేన్నులను) గిఫ్ట్‌గా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంచి, వారి భవిష్యత్ అభివృద్ధికి మార్గదర్శిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చిన్నారెడ్డి, ప్రధానోపాధ్యాయులు నరేందర్, యూత్ సభ్యుడు విష్ణువర్ధన్ రెడ్డి, విడిసి చైర్మన్, పిల్లల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# భైంసా పట్టణంలో ఆడిటోరియం, ఏర్పాటు చేయాలి..

## విద్య, సాంస్కృతిక, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు వీలు కలుగుతుంది మోటివేషనల్ స్పీకర్ వాడే కార్ లక్ష్మణ్,.....

నిర్మల్ జిల్లా ముదోల్ మార్చ్ 17 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గంలో జనాభా గణనీయంగా పెరుగుతోంది. పట్టణీకరణ పెరిగిన కొద్దీ ప్రజల సంఖ్య కూడా అధికమవుతోంది. ముఖ్యంగా యువతలో విద్యపై ఆసక్తి పెరిగింది. ప్రతి ఏటా వేల సంఖ్యలో విద్యార్థులు పాఠశాలలు, కాలేజీలు పూర్తి చేసుకుని ఉన్నత విద్య కోసం ప్రయత్నిస్తున్నారు. దీనితో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, సంఘ సంస్కృతిక కార్యక్రమాలు, ఉపాధ్యాయ సమావేశాలు, యూత్ ట్రైనింగ్ ప్రోగ్రామ్లు, ఉద్యోగ సంబంధిత అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కూడా తగిన వేదికలు అవసరం అవుతున్నాయి.

ప్రస్తుతం ఉన్న పరిస్థితి

ముదోల్ నియోజకవర్గంలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత మరియు సామాజిక కార్యకర్తలు ఏదైనా పెద్ద స్థాయి కార్యక్రమం నిర్వహించాలంటే తగిన వేదిక లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నా, ఉపాధ్యాయులు తమ సమ్మేళనాలు నిర్వహించాలన్నా, ప్రతిభ కనబరిచే విద్యార్థులకు సన్మానాలు చేయాలన్నా సరైన వేదిక లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది.

అంతేకాకుండా, సాంస్కృతిక, సాహిత్య, కళాపరమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు సదుపాయాలు లేని కారణంగా కళాకారులు, సాహిత్యవేత్తలు తగిన స్థలాన్ని వెతుక్కుంటూ ఇతర పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

భైంసా పట్టణంలో ఆడిటోరియం నిర్మాణం– సమయోచిత పరిష్కారం

ప్రస్తుతం ఉన్న ఇబ్బందులను పరిష్కరించేందుకు భైంసా పట్టణంలో ఒక విస్తృతమైన, ఆధునిక సదుపాయాలతో కూడిన ఆడిటోరియం నిర్మించాల్సిన అవసరం ఉంది. ఈ ఆడిటోరియం వల్ల ప్రజలకు, విద్యార్థులకు, ప్రభుత్వానికి అనేక ప్రయోజనాలు లభిస్తాయి.

ఆడిటోరియం వల్ల కలిగే ప్రయోజనాలు

1. విద్యార్థులకు ప్రోత్సాహం:

విద్యార్థులకు వార్షిక దినోత్సవాలు, అవార్డు ఫంక్షన్లు, కరియర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించేందుకు విస్తృతమైన వేదిక ఉంటుంది.

సైన్స్ ఫెయిర్లు, ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్లు, టెక్నికల్ వర్క్‌షాప్‌ల కోసం సదుపాయాలు లభిస్తాయి.

2. సంఘ సంస్కృతిక కార్యక్రమాలకు వేదిక:

స్థానిక కళాకారులు, నాటక సమితులు, సంగీత ప్రదర్శనలు, డాన్స్ షోస్, సాహిత్య సమావేశాలు నిర్వహించేందుకు అనువుగా ఉంటుంది.

కుబీర్,కుంటాల, లోకేశ్వరం ,భైంసా,బాసర్ ,తానూర్, ముదోల్ మండలాలకు చెందిన ప్రజలు కూడా ఇందులో పాల్గొనగలుగుతారు.

3. ప్రభుత్వ కార్యక్రమాలకు మద్దతు:

ప్రభుత్వ పాలనలో భాగంగా, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించే సమావేశాలు నిర్వహించేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుంది.

ఎన్నికల సమయంలో అధికారులకు, ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుగా ఉంటుంది.

కొత్తగా నియామకాలు పొందిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు, స్వయం సహాయ సంఘ సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ఉపయోగపడుతుంది.

4. వ్యాపార, పరిశ్రమల ప్రదర్శనలకు అవకాశం:

బిజినెస్ ఎక్స్పో, స్టార్టప్ మీట్లు, మార్కెటింగ్, రిటైల్, పరిశ్రమల ప్రదర్శనలకు ఇది ఒక గొప్ప వేదికగా ఉంటుంది.

5. ఆర్థిక లాభాలు:

ఆడిటోరియం ఏర్పాటు వల్ల స్థానికంగా అనేక ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

వివిధ కార్యక్రమాలు, ప్రదర్శనల కారణంగా హొటల్, రిసార్ట్స్, ప్రయాణ



ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ మోటివేషనల్ స్పీకర్ వాడే కార్ లక్ష్మణ్,

సౌకర్యాలపై డిమాండ్ పెరిగి వ్యాపార రంగానికి లాభం కలుగుతుంది.

ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు

1. ప్రయోజనాలను అర్థం చేసుకుని ప్రణాళిక రూపొందించాలి:

భైంసా పట్టణం వృద్ధిని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని ప్రణాళిక రూపొందించాలి.

2. భూమి మరియు నిధుల కేటాయింపు:

ప్రభుత్వ భూమిని గుర్తించి, అవసరమైన నిధులను కేటాయించాలి.

3. ప్రాంత ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి:

స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, కళాకారులు, విద్యార్థులు, వృత్తి నిపుణులు, వ్యాపారస్తులు అందరూ కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి.

4. ప్రభుత్వ ప్రాజెక్టుగా చేపట్టి వేగంగా నిర్మించాలి:

దీని నిర్మాణానికి అనుమతులు త్వరగా మంజూరు చేసి, పనులు వేగంగా పూర్తి చేయాలి.

భైంసా పట్టణంలో ఆడిటోరియం నిర్మాణం ఎంతో అవసరం. ఇది విద్య, ఉద్యోగ, సాంస్కృతిక, ప్రభుత్వ, సామాజిక రంగాలన్నింటికీ ఒక గొప్ప వేదికగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ముదోల్ నియోజకవర్గంలోని విద్యార్థులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు, యువత, ప్రభుత్వ అధికారులు, వ్యాపారవేత్తలు అందరూ దీని ప్రయోజనాలను అనుభవించగలరు. అందువల్ల, ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు, సామాజిక నాయకత్వానికి విజ్ఞప్తి ఏమిటంటే ఈ ప్రాజెక్టును త్వరగా అమలు చేసి భవిష్యత్ తరాలకు మేలు కలిగించాలి.

# ఆశలు కాదు ఆశయాల కోసం జీవించాలి.

## వివేకానంద ఆవాసానికి మూడెకరాల భూమిని విరాళంగా అందజేసిన సోనా గ్రామానికి చెందిన బాబురావు పటేల్,....





భూమిని దానం చేసిన బాబురావు పటేల్ కు కృతజ్ఞత తెలుపుతున్న ప్రముఖులు

నిర్మల్ జిల్లా కుబీర్ మార్చ్ 17 అమృత్ తెలంగాణ కుబేర్ మండలంలోని సౌనా గ్రామానికి చెందిన స్వర్గీయ కేంశెట్టి బాబురావు పటేల్ తనకు చెందిన మూడు ఎకరాల 25 గుంటల వ్యవసాయ భూమిని బైంసా పట్టణంలోని వివేకానంద ఆవాసానికి దానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కృతజ్ఞత కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ... ఈ గొప్ప కార్యాన్ని మన ఆశలు జీవితాన్ని తగ్గించవచ్చు! ఆశయాలు మనల్ని చిరంజీవుల్ని చేస్తాయి!! స్వల్పమైన సుఖాల కోసం, ఆశల కోసం అర్రులు చాస్తున్న ఈ కాలంలో ఉన్నతమైన విలువలు ఆశయాల కోసం కొందరు వ్యక్తులు జీవిస్తారు. జీవించడమే కాదు ఆచరించి చూపించి మార్గదర్శకులుగా నిలుస్తారని ఆకోవాకు చెందిన వారే భూదాత స్వర్గీయ బాబురావు పటేల్, అని వారి సేవలు ఎందరికో స్ఫూర్తి అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సహా సంఘ్ చాలక్ సాదుల, కృష్ణదాస్,వివేకానంద ఆవాస కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు శైలేష్, మహాశెట్టివార్, నారాయణ,సభ్యులు శ్యామ్ మందాని,నాగమణి లింగన్న, దామోదర్,వందన, అనిల్,రాజేశ్వర్,భోజన్న,రామకృష్ణగౌడ్, మహిపాల్, అరుణ్‌రాజ్,నవీన్,దత్తురాం,లింగారెడ్డి, దేవేందర్, లక్ష్మణ్,బాలాజీ,మాధవ్,సుష్మిత రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు డి...... నలుగురికి తీవ్ర గాయాలు



రోడ్డు ప్రమాదంలో కాళ్లు విరిగి బొక్క బయటకు వచ్చిన దృశ్యం



రోడ్డు ప్రమాదంలో గాయాలతో రోడ్డుపై విలవిలలాడుతున్న బాధితులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చ్ 17 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని రాంపూర్ గ్రమానికి చెందిన గుండోజీ నాగార్జున, , శ్రీరామ్ వెంకట రమణ, నిర్మల్ కు చెందిన నగేష్ ముగ్గురు కలసి పనుల నిమిత్తము ఈరోజు సాయంత్రం నర్సాపూర్ వెళ్ళి తిరిగి ద్విచక్ర వాహన0పై వస్తుండగా వారి ద్విచక్ర వాహనానికి ఎదురుగా వస్తున్న కున కళ్యాణ్, నిర్మల్ నుండీ తన సొంత గ్రామానికి నందన్ గ్రామానికి వెళ్తు నసిరాబాద్ గ్రామ సమీపంలోని జాతీయ రహదారి 61 పై అతి వేగంగా నడిపి తనకు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహన్నాని ఢీ కొట్టడంతో ముగ్గురి కాళ్లు విరిగి తీవ్ర గాయాలు కావడంతో పాటు కూన కల్యాణ్ కు కూడా గాయాలు కావడంతో వీరిని 108 అబులెన్సు లో నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించినారు అని వెంకట రమణ బావ ప్రకాష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగ కూన కళ్యాణ్ పై దరకాస్తు ఇవ్వగా ఏ.ఎస్ఐ శంకర్ కేసు నమోదు చెసి విచారణ చేపట్టినారు.



రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిన దృశ్యం

# ప్రమాదవశత్తు చెరువులో పడి ఒకరి మృతి..



ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన దృశ్యం



నిర్మల్ జిల్లా నర్సాపూర్ జీ మార్చి 17 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన సుంకరి శ్రీనివాస్, 45 ప్రతిరోజు లాగ ఈరోజు తెల్లవారుజామున బైర్భూమికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి ఇంటి నుండి వెళ్ళినాడు ఉదయం 9 గంటల వరకు ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు గ్రామ శివారులో గల ఊర చెరువు వద్ద అనుమానం వచ్చి వెతకగా చెప్పులు కనిపించడంతో. వెంటనే గజ ఈతగాళ్లతో చెరువులో వెతకగా శ్రీనివాస్ చనిపోయి శవమై కనిపించినాడు. భైర్భూమికి వెళ్లి చెరువు నీటిలో దిగగా ప్రమాదవషత్తు కాలుజారి నీటిలో పడి ఊపిరాడక చనిపోయినాడు అని భార్య సుంకరి లక్ష్మి పోలీస్ స్టేషన్ నర్సాపూర్ జి యందు దరఖాస్తు ఇవ్వగ ఏఎస్ఐ శంకర్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

# మంచి ఫలితాలు తీసుకువచ్చేలా కృషి చేయాలి

కుబీర్ :అమృత్ తెలంగాణ: మండలంలో ఉన్న ఆయా పాఠశాల విద్యార్థులకు రానున్న పదో తరగతి వార్షికపరీక్షల్లో మంచి ఫలితాలు తీసుకువచ్చేలా కృషి చేయాలని మండల విద్యాధికారి విజయ్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ అన్నారు. సోమవారం కుబీర్ మండలంలోని పార్డి (బి)ఎల్‌బిఎం ఉన్నాత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విజయ్ కుమార్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రానున్న మూడు రోజులో నిర్వహించే వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు తీసుకువచ్చి పాఠశాల కు మరియు తల్లిదండ్రులకు ఉపధ్యాయులకు మంచి పేరు తీసురవాలని కోరారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు




పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి నృత్యాలు చేసి పలువురిని అనదించారు

# పొన్కల్ దిన వారసంతాల వేలంపాట వాయిదా

జన్నారం :అమృత్ తెలంగాణ: మండలంలోని పోనకల్ గ్రామపంచాయతీ లో సోమవారం ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఈవో పి ఆర్ డి జలంధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన దిన, వార సంత వేలం పాఠాలు వాయిదా వేసినట్లు పొనకల్ పంచాయితీ ఈవో రాహుల్ తెలిపారు. ఈ వేలం పాటలో దినా సంత కోసం 24 మంది సభ్యులు దరఖాస్తు చేసుకోగా, వారసంత కోసం 45 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు.. వారికి వేలంపాట నిర్వహించామన్నారు. కానీ, ఈ వేలం లో సరియైన వేలం పాట మొత్తం రానందున తిరిగి వేలం పాట తేదీ 20.03.2025 గురువారం నిర్వహించడం జరుగుతుందన్నారు. గురువారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు డిపాజిట్ లు తీసుకోవడం మరియు 10 గంటల నుండి వేలం పాట కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ పాటలో అధిక సంఖ్యలో పాల్గొని వేలంపాటన విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈరోజు ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి 86 అర్జీలు వచ్చాయని తెలిపారు. శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఎండలు తీవ్రస్థాయిలో ఉన్నందున, జిల్లాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. వడదెబ్బతో అనారోగ్యానికి గురై ఆసుపత్రులకు వచ్చే రోగులకు అన్ని రకాల మందులు, సెలైన్ బాటిళ్లు, ఓఆర్ఎస్ పొట్లాలు తగినన్ని అందుబాటులో ఉంచాలన్నారు. మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు నీటిని అందించాలన్నారు. జిల్లాలో కొయ్య బొమ్మల తయారీకి ఉపయోగించే పోనికి కర్రను సమకూర్చుకోవడానికి పొనికి వనాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్నందుకు



డిఆర్డిఓ విజయలక్ష్మి ని కలెక్టర్ అభినందించారు. జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమకూర్చిన స్టీల్ నీళ్ల సీసాలను కలెక్టర్ అధికారులకు అందించారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించడంలో భాగంగా స్టీల్ నీళ్ళ సీసాల వైపు మళ్లిన అధికారులను కలెక్టర్ అభినందించారు. అన్ని కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని ఈ కలెక్టర్ సందర్భంగా తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ దీక్షకు మద్దతు



దీక్షకు మద్దతు తెలుపుతున్న వివిధ పార్టీల సంఘాల నాయకులు

నిర్మల్ జిల్లా మార్చి 17 అమృత్ తెలంగాణ నిర్మల్ కలెక్టరేట్ కార్యాలయం ముందర సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ చేపట్టిన దీక్షకు మద్దతు తెలిపారు గోనె మల్లేశ్వరి గోనే స్వామి అనే నిరుపేదకుటుంబం ఖానాపూర్ మండలంలోని గ్రామంలో గత 30 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న ఫారెస్ట్ అధికారులు వారి ఇంటిని తొలగించడం అన్యాయమని ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మంత్రి సీతక్క నిరుపేదలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకూడదని పలుమార్లు సూచించిన ఫారెస్ట్ అధికారుల తీరు మారకపోవడం విచారకరమన్నారు ఈ నిరుపేద కుటుంబం

వద్ద గత 20 సంవత్సరాలు నుండి నివసిస్తున్నట్లు గ్రామపంచాయతీ టెక్స్ రసీదు అన్ని ఉన్న ఇలా చేయడం దారుణమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జె రాజు, ఆర్.టి.ఐ కార్యకర్త సయ్యద్ కలీం తదితరులు ఈ దీక్షకు మద్దతుగా పాల్గొన్నారు

# మొక్క జొన్న పంట దగ్ధం

కుబీర్ :అమృత్ తెలంగాణ: మండలంలోని ఫార్డి బి గ్రామానికి చెందిన సాకాలి దేవీలాల్ అనే రైతు కు చెందిన మొక్క జొన్న సోమవారం దగ్ధం అయింది. రైతు తెలపిన వివరాల ప్రకారం తన కున్న వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 288/5 లో ఒక్క ఎకరం 27గుంటల భూమిలో మొక్క జొన్న పంటను సాగుచేశారు. దింతో మూడు నెలల నుంచి కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చి మొక్క జొన్న పంట పండించారు. దింతో చివరి దశ కు వచ్చిన తరవాత కూలీలతో మొక్క జొన్న పంటను కోత కోసి కుప్పలు వేయగా ఆదివారం సాయంత్రం తన వ్యవసాయ క్షేత్రం పక్కన విద్యుత్ ట్రాన్సపారు ఉంది



దింతో ప్రమాదవ శాత్తు ఒక్కసారి గా షర్ట్ సర్కట్ జరగడం తో మొక్క జొన్న పంట కాలి బూడిద అయిపోయింది. రైతు పంట క్షేత్రానికి వెళ్లి చూసే సరికి రైతు నోటి నుంచి మాట రాకుండా పోయింది కంటి తడి పెట్టారు. వెంటనే రెవెన్యూ అధికారులకు సమాచారం అందించగా పంట క్షేత్రాన్ని పరిశీలించి నష్ట పోయిన రైతుకు నష్ట పరిహారం అందేలా చూస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ అధికారి నరేష్, విద్యుత్ శాఖ అధికారులు రైతు ఉన్నారు.

# పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ..

జన్నారం:అమృత్ తెలంగాణ: మండల కేంద్రం లోని గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు పీ సీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ 32 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా ప్లేట్లను పంపిణీ చేశామన్నారు. ఈ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దుర్గం తిరుపతి, ప్రశాంత్, దేవేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..



# అబ్బా నభా ఆ కొంటె చూపుతో పడేశావ్



సుదీర్ బాబు హీరోగా నటించిన నన్ను దోచుకుందువటే సినిమా తో హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ నభా నటేష్. మొదటి సినిమాతోనే మంచి పేరును దక్కించుకుంది. అందంతో పాటు మంచి నటన ప్రతిభ ఉన్న హీరోయిన్ ఇండస్ట్రీకి దొరికింది అంటూ చాలా మంది ఆ సమయంలో ఆమెపై ప్రశంసల వర్షం కురిపించడం జరిగింది. ఆ సినిమా తర్వాత తెలుగు లో వరుసగా ఆఫర్లు వచ్చాయి. చిన్నా చితకా ఆఫర్లు చేస్తున్న సమయంలో డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ హీరోగా రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో హీరోయిన్ గా ఛాన్స్ దక్కింది. ఆ సినిమాలో మరో హీరోయిన్ ఉన్నా కూడా ఈమె డామినేషన్ క్లీయర్ గా కనిపించింది. ముద్దుగుమ్మ నభా ఇస్మార్ట్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత రవితేజ తో కలిసి నటించే అవకాశం దక్కించుకుంది. అంతే కాకుండా సోలో బ్రతుకే సో బెటర్ ఇంకా అల్లుడు అదుర్స్.. మాస్ట్రో ఇలా పలు సినిమాల్లో ఛాన్స్ దక్కించుకుంది. కానీ సక్సెస్ అవ్వలేక పోయింది. దాంతో ఈ మధ్య ఆఫర్లు రావడం లేదు. అయినా కూడా ఈ అమ్మడి సోషల్ మీడియా జోరు మాత్రం కంటిన్యూ అవుతోంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. అలా ఓర కంట చూస్తూ.. నాలుక బయటకు పెట్టి కవ్విస్తున్న ఈఅమ్మడిని చూస్తూ ఎవరికైనా కూడా బాబోయ్ అనిపించాల్సిందే. కొంటె చూపుతో ఈ అమ్మడు పడేస్తోంది అంటూ ఈ ఫోటో కు తెగ కామెంట్స్ వస్తున్నాయి. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ పోటో తెగ వైరల్ అవుతోంది.

# 'పాపతో పైలం'.. మాస్ ఐటమ్ సాంగ్ తో మొదలైన మ్యూజికల్ 'హంట్'..!


నైట్రో స్టార్ సుధీర్ బాబు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ స్పెషల్ యాక్షన్ థ్రిల్లర్ "హంట్". 'గన్స్ డోన్ట్ లై' అనే ట్యాగ్ లైన్ తో రూపొందుతున్న ఈ సినిమాలో అతను యాక్షన్ ప్యాక్డ్ పోలీస్ ఆఫీసర్ పాత్రను పోషిస్తున్నాడు. ఇందులో 'ప్రేమిస్తే' భరత్ – సీనియర్ నటుడు శ్రీకాంత్ మేకా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'హంట్' ప్రచార చిత్రాలు మరియు టీజర్ అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ నేపథ్యంలో తాజాగా సినిమాలోని 'పాపతో పైలం' అనే ఫస్ట్ సింగిల్ లిరికల్ వీడియోని లాంచ్ చేయడంతో మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. 'పాపతో పైలం' అనేది ఎనర్జిటిక్ ఐటమ్ నంబర్ అని చెప్పాలి. ఇందులో క్రాక్ బ్యూటీ అప్సర రాణి ఐటమ్ భామగా ఆడిపాడింది. సుధీర్ బాబుతో పాటుగా శ్రీకాంత్ మరియు భరత్ కూడా ఈ పాటలో కనిపించారు. మ్యూజిక్ డైరెక్టర్ జిబ్రాన్ ఎనర్జిటిక్ కంపోజిషన్ లో వచ్చిన ఈ డ్యాన్స్ నంబర్ మాస్ ని బాగా ఆకట్టుకుంటోంది. సింగర్స్ మంగిలి మరియు నకాష్ అజీజ్ తమదైన శైలిలో హుషారుగా ఆలపించారు. గీత రచయిత కాసర్ల శ్యామ్ ఈ పాటకు లిరిక్స్ అందించారు. స్పెషల్ సెట్ లో షూట్ చేసిన ఈ పార్టీ సాంగ్ లో సుధీర్ మరియు అప్సర తమ స్టెప్పులతో డ్యాన్స్ ఫ్లోర్ ను కదిలించారు. భరత్ – శ్రీకాంత్ కూడా వీరికి సహకారం అందించారు. తన హాట్ హాట్ డ్యాన్సులతో భూమ్ బద్దల్ కొట్టే అప్సర.. ఈసారి పటాకా




సాంగ్ లో మాస్ స్టెప్స్ తో వేట సాగించింది. "హంట్" చిత్రానికి మహేష్ దర్శకత్వం వహిస్తుండగా.. భవ్య క్రియేషన్స్ పతాకంపై వి. ఆనంద ప్రసాద్ నిర్మిస్తున్నారు. అరుల్ విన్సెంట్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. వివేక్ అన్నామలై ఆర్ట్ డైరెక్టర్ గా.. ప్రవీణ్ పూడి ఎడిటర్ గా వర్క్ చేస్తున్నారు. ఇకపోతే 'ముంబై పోలీస్' అనే మలయాళ చిత్రానికి రీమేక్ గా "హంట్" తెరకెక్కుతోందని వార్తలు వస్తున్నాయి. 2013 లో పృథ్వీరాజ్ సుకుమారన్ – రెహమాన్ – జయసూర్య ప్రధాన పాత్రల్లో నటించిన ఈ మిస్టరీ థ్రిల్లర్ సూపర్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు అదే చిత్రాన్ని సుధీర్ బాబు – శ్రీకాంత్ – భరత్ లతో రీమేక్ చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. 'హంట్' మేకర్స్ మాత్రం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించలేదు. టీజర్ ని బట్టి చూస్తే నిజమే అనిపిస్తోంది. ఇటీవల కాలంలో మలయాళ రీమేక్స్ తెలుగులో బాగానే వర్కవుట్ అవుతున్నాయి. మన నేటివిటీ మరియు తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా మార్పులు చేర్పులు చేసి హిట్టు కొడుతున్నారు. 'ప్రేమమ్' చిత్రాన్ని తెలుగుకు తగ్గట్టుగా తీసి డైరెక్టర్ చందూ మొండేటి సూపర్ హిట్ అందుకున్నాడు. త్రివిక్రమ్ శ్రీనివాస్ సహకారంతో 'భీమ్లా నాయక్' సినిమాని తెరకెక్కించి సాగర్ కె చంద్ర పర్వాలేదనిపించాడు. లేటెస్టుగా వచ్చిన 'గాడ్ ఫాదర్' సినిమా కూడా సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. దర్శకుడు మోహన్ రాజా చేసిన చేంజెస్ తెలుగు ఆడియన్స్ ని ఆకట్టుకున్నాయి. సుధీర్ బాబు "హంట్" సినిమా కూడా మలయాళ రీమేక్ అయితే.. తెలుగుకు తగ్గట్టుగా మార్పులు చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఒరిజినల్ లో లేని విధంగా 'పాపతో పైలం' వంటి మాస్ ని ఆకట్టుకునే డ్యాన్స్ నంబర్ ని పెట్టారు. మరి త్వరలోనే రిలీజ్ కాబోతున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# లైంగిక అవయవం గుండె లేదా మెదడు లాంటిది!

కథల విషయంలో ప్రయోగం చేయాలంటే బాలీవుడ్ యువహీరో ఆయుష్మాన్ ఖురానా తర్వాతే. విక్కీ డోనర్ మొదలు నేటి రిలీజ్ డాక్టర్ జి వరకూ అతడు ఎంచుకున్న దారి వేరు. ఇప్పుడు మేల్ గైనకాలజిస్ట్ పాత్రలో అతడు మరో ప్రయోగం చేసాడు. ఇందులో రకుల్ ప్రీత్ సింగ్ కథానాయిక. ప్రస్తుతం టీమ్ ప్రచారంలో బిజీబిజీగా ఉంది. ఓ ఇంటర్వ్యూలో రకుల్ ప్రీత్ సింగ్ వ్యాఖ్యలు ఇప్పుడు కలకలం రేపుతున్నాయి. డాక్టర్ జి మూవీ ప్రారంభం నుండి హెడ్ లైన్స్ లో నిలుస్తోంది. ఈ సినిమా కాస్టింగ్ కథాంశం సహా ప్రతిదీ చర్చనీయాంశమయ్యాయి. ముఖ్యంగా దాని కథ లో మ్యాటర్ ప్రతిసారీ చర్చకు వస్తోంది. భారతదేశంలో మగ గైనకాలజిస్ట్ పాట్లు ఎలా ఉంటాయనేదే ఈ సినిమా కాన్సెప్టు. ఇది ఒక రకంగా యుక్తవయస్కుల లోగుట్టును ధైర్యంగా వివరించే ప్రయత్నం.



ఆయుష్మాన్ ఖురానా– రకుల్ జంటగా నటించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. అందాల కథానాయిక రకుల్ ప్రీత్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ .. యుక్తవయసులో మగ గైనకాలజిస్ట్ వద్దకు వెళ్లడానికి సిగ్గుపడ్డట్లు వెల్లడించింది.




# బ్లాక్ బికినీలో భగభగ మరిగించిన రష్మిక



గత కొద్దిరోజులుగా రష్మిక మందన ఒంటరి దీవుల విహారం సంచలనంగా మారింది. అయితే ఈ విహారం ఒంటరిగానా జంటగానా? అనేదే అందరి సందేహం. అక్కడ ఒంటరిగా విహారం చేయడం లేదని తనతో పాటే ఒక ప్రముఖ యువహీరోతో జంటగా షికార్ చేస్తోందని గుసగుసలు వేడెక్కిస్తున్నాయి. అతడు ఉపయోగించిన సన్ గ్లాసెస్ నే తాను కూడా ధరించడంతో బాలా కుమారి ఇట్టే దొరికిపోయింది. విమానాశ్రయంలో వెళ్లేప్పుడు విడివిడిగా కనిపించినా మాల్దీవుల నుంచి లోన్ లీ ఫోటోలు షేర్ చేసినా కానీ ప్రస్తుతం ఈ భామ వ్యవహారాలపై ఎవరికీ నమ్మకం కుదరడం లేదు. ఎవరి సందేహాలు వాళ్లకు ఉన్నాయి. రష్మిక నుండి విటమిన్ సీ రోజువారీ మోతాదుకు సంబంధించిన టోన్డ్ ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారుతున్నాయి. రష్మిక గత వారం మాల్దీవుల బీచ్ నుంచి అరుదైన ఫోటోలను షేర్ చేస్తోంది. కొద్దిసేపటి క్రితం మరో రెండు ఫోటోలను పోస్ట్ చేసింది. రష్మిక నల్లటి టూ–పీస్ లో ధడ పుట్టించింది. బికినీ బాడీని కవరప్ చేస్తూ పైన నార చొక్కా ధరించింది. ఎండలో అందమైన అల్లికతో ఉన్న హ్యాట్ ని ధరించింది. వీటన్నిటికీ మించి రష్మిక అలా కాలిపై కాలు వేసుకుని కూచున్న తీరు యువతరాన్ని ఆకర్షించింది

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com